

ఎంపీ పాటిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన డోంగ్లీ మండల బీజేపీ, కాంగ్రెస్ నేతలు



జుక్కల్‌లో మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

# స్వరాష్ట్రంలోనే జుక్కల్ ఎంతో అభివృద్ధి

- ఎంపీ బీబీ పాటిల్
- ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

డోంగ్లీ, నవంబర్ 22: స్వరాష్ట్రంలోనే జుక్కల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎంపీ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీ పాటిల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. షిండే గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. డీసీసీబీ డైరెక్టర్ రాంపటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దిగంబర్‌రావు పటేల్, విండో వైస్ చైర్మన్ విజయ్ పటేల్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆనంద్ పటేల్, విండో మాజీ చైర్మన్లు నీలకంఠ్‌రావు పటేల్, అశోక్ పటేల్, యూత్ మండల అధ్యక్షుడు సుధాకర్ పాటిల్, నాయకులు బస్వంత్‌రావు, హెచ్ పాటిల్, సూర్యకాంత్ పాటిల్, బస్వంత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి..

మద్నూర్, నవంబర్ 22: రాష్ట్రం ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. మద్నూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రస్తుతం చేపడుతున్న పథకాలతోపాటు కొత్తగా మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండే గెలుపు కోసం ప్రతిఒక్కరూ కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. వారం రోజులపాటు ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్క పథకంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయో వివరించాలన్నారు. సమావేశంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫార్, సొసైటీ చైర్మన్ శ్రీనూపటేల్, సొసైటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు కుషాల్, సుధాకర్‌పటేల్, సుల్తాన్, మొయిన్‌పటేల్, వట్నాల్ రమేశ్, హన్మాండ్లు, నాగేశ్, రవి, సుధీర్, తులసీరాం, రాజు, జ్ఞాను, సాహెబ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలోనే..

నిజాంసాగర్, నవంబర్ 22: మన పక్కనే కర్ణాటక, మహారాష్ట్ర ఉన్నాయని, తెలంగాణలో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అక్కడ లేవని, ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కేవలం తెలంగాణలోనే జరిగిందని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే తరపున ఆయన జుక్కల్ మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. మరోసారి కేసీఆర్ సీఎం అయ్యేందుకు కారు గుర్తుకు ఓటేసి హన్మంత్‌షిండేను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నీలూపటేల్, సాయాగౌడ్, శివానంద్, మాధవ్‌రావు దేశాయ్, బొల్లి గంగాధర్, రాములుసేట్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా..
# అభివృద్ధి చేస్తా..

- జుక్కల్ ఎమ్మెల్యే షిండే
- బిచ్కుందలో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే, ఎంపీని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

బిచ్కుంద, నవంబర్ 22: తాను లోకల్ వ్యక్తిని అని, అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. బిచ్కుందలో ఆయన ఎంపీ బీబీ పాటిల్‌తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వారికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. బిచ్కుందలోని ప్రధాన కూడలిలో గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ.. ఇప్పటికే బిచ్కుందకు డిగ్రీ, పీజీ కాలేజీలు, డయాలసిస్ కేంద్రం మంజూరు చేయించినట్లు చెప్పారు. బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పనులతో పాటు వంద పడకల దవాఖాన నిర్మాణానికి భూమి పూజ చేశామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. బిచ్కుంద నుంచి బాన్సువాడ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు. మరోసారి అధికారంలోకి రాగానే విడుతల వారీగా పింఛన్, రైతుబంధు డబ్బులు పెంచుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావ్ దేశాయ్, సొసైటీ చైర్మన్ నాల్చార్ బాలు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..



బూర్గుల్ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జుక్కల్‌లో యువకులు



పిట్లంలో..

నిజాంసాగర్/ పిట్లం, నవంబర్ 22: మహ్మద్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. బుర్గుల్ గ్రామంలో నాయకులు అఫ్జల్, మనీష్‌రెడ్డి, జీవన్, సాయాగౌడ్, రాములుతోపాటు కార్యకర్తలు గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపడితే సీఎం కేసీఆర్ కొనసాగించనున్న సంక్షేమ పథకాలను వివరించారు. మహ్మద్‌నగర్‌లో సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, మైనార్టీ నాయకులు ఇఫ్తాకర్, జునేద్, అజ్జూతోపాటు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి షిండేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

జుక్కల్‌లోని పలు కాలనీల్లో యువకులు బీఆర్ఎస్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షిండేను మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే కొత్తగా ప్రవేశపెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

పిట్లం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పిట్లంలో అన్నారం వెంకట్‌రాంరెడ్డి, తిమ్మానగర్‌లో విజయ్, చిన్నకొడప్‌గల్‌లో నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరారంలో శంకర్, హన్మంత్‌రావు, రాంపూర్‌లో నారాయణరెడ్డి, సిద్దాపూర్‌లో హన్మంత్‌రావు, పిట్లం మైనార్టీ కాలనీలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, మాజీ జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, నర్సాగౌడ్, జగదీశ్, నవీన్, బాబూమేస్త్రి, రవిచంద్ర, వేణుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి

నిజాంసాగర్, నవంబర్ 22: మండలంలోని మల్లూర్ గ్రామానికి చెందిన కోటగిరి రవి(44) చెరువులో జారిపడి మృతిచెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రవి గొర్రెలను మేపేందుకు బుధవారం అటవీప్రాంతానికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం గొర్రెలకు నీళ్లు తాగించేందుకు చెరువులోకి దింపాడు. ఆయన కూడా దిగగా.. కాలుజారి నీటిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందాడు. మృతదేహాన్ని చెరువులో నుంచి బయటికి తీయించినట్లు ఎస్సై తెలిపారు. భార్య సాలవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## మహ్మద్‌నగర్ గ్రామాన్ని సందర్శించిన అబ్జర్వర్

నిజాంసాగర్, నవంబర్22: మండలంలో మొత్తం 40 మంది ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు వారికి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేలా బుధవారం అవకాశం కల్పించారు. మహ్మద్‌నగర్‌లో 13 మంది ఇంటి నుంచి ఓటు వేస్తారని తెలుసుకున్న జనరల్ అబ్జర్వర్ చిపాంగ్ ఆర్తుర్ వర్చినో బుధవారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట గిర్దావర్ అంజయ్య ఉన్నాడు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I NAKKA SRUTHIKA D/O NAKKA RAJESHWAR,H.NO:2-56/1,MOTHE,VELPUR (M) NIZAMABAD (Dist), CHANGED MY NAME AS **NAKKA SRUTHIKA YADAV**
NTZ-318677

CHANGE OF NAME

★ **I, BANOTH BHASKAR, S/o. Mothilal, R/o.** H.No. 2-116, Dammannapet, Kammarpally, Nizamabad, TS. I have Changed My Name as BANAVATH BHASKAR, S/o. Banavath Mothilal.
NT-313022

WANTED

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

WANTED

★ **రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.